
కత్తుల బోను
అడపా చిరంజీవి

# కత్తుల బోను

"మహాప్రభూ... మహాప్రభూ!" అంటూ ఉరుకులు పరుగులు తీస్తూ వచ్చిన ఒక భటుడు మహారాజు కీర్తిసేనులవారి పాదాల మీద పడ్డాడు.

"ఏమిటి? ఏమా కంగారు, ఏం జరిగింది?" అని నింపాదిగా ప్రశ్నించాడు మహారాజు కీర్తిసేనుడు.

మెల్లగా పైకిలేచిన ఆ భటుడు ఆయాసం తీర్చుకుంటూ, "ప్రభూ! మన పట్టపుటేనుగు మరణించింది!" అని చెప్పాడు.

"పట్టపుటేనుగు మరణించిందా? ఏమిటీ అకాలవార్త!" మహారాజు ఆశ్చర్యం ప్రకటించాడు.

కీర్తిసేనుడితో రాచరికపు వ్యవహారాల గురించి సమాలోచన చెయ్యడానికి అప్పుడే వచ్చిన మహామంత్రి గుణవర్మ భృకుటి ముడిపడింది.

"మహారాజా! శుభకార్యాలకు నగరమంతటా ఊరేగింపుగా తిరిగే భద్రగజం అకాల మృత్యువాతపడటం అశుభసూచకం... మీకు తెలియనిది ఏముంది?"

మౌనంగా తల వూపిన కీర్తిసేనుడు విగడియపాటు మాట్లాడలేకపోయాడు.

ఆయన ఆలోచనలను భగ్నం చెయ్యడం ఇష్టం లేక మహామంత్రి కూడ మౌనం వహించి చేసైగ చెయ్యగానే, వార్త తెచ్చిన భటుడు వెనుదిరిగి వెళ్లిపోయాడు.

"మంత్రివర్యా! భద్రగజం మరణం మాలో కలవరం రేపుతున్నది. ఇప్పుడేమిటి చెయ్యడం?"

"కలవరపడకండి ప్రభూ! మనకు, మన రాజ్యానికి ఎటువంటి ప్రమాదం లేదు. దేశం సుభిక్షంగా వున్నది. పోయిన ఏడాది కంటే ఈ యేడు పంటలు బాగా పండాయి. ప్రజలు ఆనందోత్సాహాలతో ఉల్లాసంగా వున్నారు. మీ ధర్మపాలనలో ప్రజలకు లోటు ఏమున్నది ప్రభూ!"

"అయితే, ఇప్పుడు మన కర్తవ్యం ఏమిటో సెలవియ్యండి మంత్రివర్యా!"

"ఘనంగా పేరు తెచ్చుకున్న మహాజ్యోతిష్య పండితులు మన రాజ్యంలో వున్నారు. మహారాజా! వారిని రావించి, విషయం తెలుసుకుందాము..."

"మంచి యోచన... ఎంతమంది వుంటే అంతమందినీ రావించండి..." అంటూ ధైర్యం తెచ్చుకున్నాడు కీర్తిసేనుడు.

❖ ❖ ❖

మహారాజు ఎదురుగా ఆశీనులై వున్నారు. పదిమంది జ్యోతిష్య పండితులు. తాళపత్ర గ్రంథాలను తెరిచి పట్టుకుని వేళ్లమీద దీక్షగా లెక్కలు వేస్తున్న వారిని శ్రద్ధగా గమనిస్తున్నాడు కీర్తిసేనుడు.

మహారాజుకు ఓ పక్కగా వున్న ఆసనం మీద కూర్చున్న గుణవర్మ, ఏ అశుభం వినవలసి వస్తుందోనని కాస్త ఆందోళనగానే వున్నాడు. చిట్టచివరకు పండితులంతా ముఖముఖాలు చూసుకుని, రాజుగారి ముఖం వైపు సందేహంగా

చూశారు.

"పండిత శ్రేష్టులారా... మీ జోస్యఫలితం ఏమిటో సెలవియ్యండి" అని అడిగాడు కీర్తిసేనుడు.

ఒక పండిత శ్రేష్టుడు తల పంకించి, "మహాప్రభూ! ప్రజారంజకమైన మీ పరిపాలనకు ఎటువంటి ఆటంకమూ లేదు. మీ కీర్తి ఆచంద్రతారార్కము విలసిల్లుతుంది" అని చెప్పాడు.

"అది మా పేరులోనే వున్నది!" అంటూ మీసం మెలేశాడు మహారాజు.

మరో పండితుడు తల తాటించి, "అవును మహారాజా! మీ జాతకం మహారాణీవారి జాతకం దివ్యంగా వున్నవి. చిరకాలం ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారు..." అని సెలవిచ్చాడు.

అలా ఆ పండితులలో ఎనిమిది మంది శుభసూచకములనే చెప్పి, కీర్తిసేనుడికి ఆనందం కలిగించారు.

తొమ్మిదో పండితుడు, "క్షమించండి ప్రభూ! మీ కుటుంబం వైపు శుక్రుడు వక్రదృష్టితో చూస్తున్నాడు. ఇదీ అని చెప్పలేని ప్రమాదమేదో పొంచివున్నది. కొండుభట్టు జోస్యులు దీనికి సమాధానం చెప్పగల సమర్ధులని నా విశ్వాసం..." అంటూ వారికి మధ్యలో ఆశీసులై వున్న పండితుడి వైపు సాభిప్రాయంగా చూశాడా జోస్యుడు. వెనువెంటనే అందరి దృష్టి ఆయన వైపు మళ్లింది.

"అవును రాజా! చక్రతీర్ధులవారు చెప్పింది వాస్తవం. రాజ్యనష్టం, ప్రాణహాని లాంటి సూచనలేవీ లేవు. యువరాణీవారి జాతకాన్ని పరిశీలించగా ఒక విషయం బయట పడింది..." అంటూ ఆగాడు కొండుభట్టు.

"ఏమిటి?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kattula+Bonu**

* * *